

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





గురువారం, ఫిబ్రవరి 26, 2026 | పేజీలు: 5


## ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

- కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ
- పేద కుటుంబాల వివాహ భారం తగ్గించడమే లక్ష్యం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

5లో





## కందనూలు ఘటన
# మానవత్వానికి మచ్చ

-మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి
-కంప్యూటర్ యుగంలో కుల వివక్ష ఏమిటి..?
-పోలీసులు సుమోటగా కేసులు నమోదు చేయాలి..!
- పసి గుడ్డు మల్లన్న దర్శనానికి వెళ్తే.. బలి తీసుకున్నారు
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో జరిగిన, సంఘటన కందనూలు కీ మచ్చగా మారిందని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆరోపించారు. బుధవారం ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన శిబిరానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, జయపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి ల తో కలిసి శిబిరం వద్ద హాజరై, బాధితులైన గణేష్ మౌనికాల కుటుంబ సభ్యులకు పరామర్శించి భరోసా

-మిగతా 2లో..

### పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన
# ఏర్పాట్లు

- కేంద్రాల్లో సెల్‌ఫోన్లకు నిషేధం
- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
-అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్షల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని వీసీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా అధికారుల

-మిగతా 2లో..

### ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ
# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



### ఎస్సీ, ఎస్టీలపై దాడులను
# సహించం

### -ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, చర్యలు తీసుకుంటామని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్లో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర బాధితులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు శంకర్ పరామర్శించారు.

-మిగతా 2లో..



# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించం





అనంతరం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని స్టేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలుగా హామీ ఉంటామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు జరిగే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతల పక్షాన నిలుస్తుందని, బాధితులకు అవసరమైన అన్ని చర్యలుతీసుకుంటామని, అలాగే దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ........ గాఎౖవ్రఎఐౖశ్రీవఎ ఋుర్వం షెడ్యూల్ క్యాస్ట్ మరియు షెడ్యూల్ ట్రైబ్స్ ప్రివెన్షన్ అథారిటీస్ యాక్ట్ 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.కుమ్మెర ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహా తో మాట్లాడి బాధ్యతలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, కుమ్మెర కేసును త్వరగా పరిష్కరించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

కుమ్మెర బాధితులకు తక్షణ ఖర్చుల నిమిత్తం గణేష్, మౌనికలకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు బుక్ చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. బాధ్యులు కుమ్మర గ్రామంలో వెళ్లడానికి ప్రాణహాని ఉంటుందని వారు భయంతో ఉన్నారని, నాగర్ కర్నూల్ లోని డబల్ బెడ్ రూమ్ ఏర్పాటు చేసి గణేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

పోలీసులు పోలీస్ స్టేషన్కు ఏదైనా సమస్యపై వచ్చే ఎస్సీ, ఎస్టీ బాధితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, వారికి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, ఆలస్యం లేకుండా కేసులు నమోదు చేసి, చట్టపరమైన విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి భద్రతాభావం కల్పించడం పోలీసుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు వివిధ సంఘాల కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కందనూలు ఘటన

# మానవత్వానికి మచ్చ



కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఈ సంఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆలయం వద్ద దర్శనానికి వెళ్లిన మాదిగ సమాజానికి చెందిన మౌనిక, రజక కులానికి గణేష్ పై అగ్ర కులాల వారు విచక్షణ రహితంగా అడ్డుకొని దాడి చేయడం కందనూలు కే తీరని మచ్చలా ఉందని కేటీఆర్ మండిపడ్డారు. పసి గుడ్డు మల్లన్న జాతరలో ఏం అడిగిందని అగ్రకులాలు అడ్డుకొని పసి గుడ్డును కాళ్లతో తొక్కి చంపిన అగ్రకులాల మానవ మృగాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన వ్యాఖ్యానించారు. ఈ జాతరలో జరిగిన సంఘటన తెలంగాణ రాష్ట్ర సమాజానికి మచ్చగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. కాగా పోలీసులు బాధితుల పట్ల కేసును సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలి..? అలా చేయకుండా బాధితులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. కుమ్మెర సంఘటనతో తెలంగాణ సమాజం మొత్తం సిగ్గుతో తలదించుకున్నదని తెలిపారు. పోలీసులు నిష్పక్షపాతంగా అగ్రకులాల నిందితుల పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా బాధితులకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా తో పాటు డబల్ బెడ్ రూమ్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వ్యాఖ్యానించారు. బి ఆర్ఎస్ పార్టీ తరఫున బాధితులకు లక్ష రూపాయల నగదు తో పాటు పది లక్షల రూపాయలతో ఇల్లు కట్టించే బాధ్యత మాజీ ఎమ్మెల్యే మర్రి తీసుకుంటారని స్పష్టం చేశారు. ఎస్సీ బీసీలపై జరిగిన దాడిని అసెంబ్లీలో ప్రస్తావిస్తూ బాధితులకు న్యాయం చేసే విధంగా గళం విప్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్ ఆల వెంకటేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ నాయకులు వివిధ కులాల సంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

# వేగవంతం చేయాలి

గద్వాల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల తహసీల్దార్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,భూ భారతి దరఖాస్తులు, రిజిస్ట్రేషన్లు,వివిధ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. 2025 తాజా ఓటరు జాబితాలోని పేర్లను 2002 ఓటరు జాబితాతో సరిపోల్చి మ్యాపింగ్ పూర్తి చేయాలని చెప్పారు.ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు.తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఓలు, సూపర్వైజర్లతో చర్చించి సమస్యలను అధిగమించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సవరణలో భాగంగా పేర్ల చేర్పులు లేదా తొలగింపులు ఉంటే పూర్తిస్థాయి పరిశీలన అనంతరం మాత్రమే నమోదు చేయాలని స్పష్టం చేశారు.భూ భారతి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గద్వాల,గట్టు మండలాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు స్లాట్ బుకింగ్,రిజిస్ట్రేషన్ లాగిన్ సమయానికి పూర్తి కావాలని సూచించారు.కుల,ఆదాయ,ఎఫ్-లైన్ పిటిషన్లు తదితర ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీఓ శ్రీనివాసరావు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,అన్ని మండలాల తహసీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన

# ఏర్పాట్లు

సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ, పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, ఆ తర్వాత ఎవరినీ అనుమతించరని పేర్కొన్నారు. జిల్లాలో 60 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, రెగ్యులర్ మరియు ప్రైవేట్ కలిపి మొత్తం 13,217 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద కఠిన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల రోజుల్లో కేంద్రాల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు అవసరమైన బస్సులు నడపాలని, విద్యుత్ శాఖ నిరంతర సరఫరా కల్పించాలని, పంచాయతీ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లు శానిటేషన్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రథమ చికిత్స సదుపాయాలతో ఏఎన్ఎంలను ఏర్పాటు చేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకొని ఓఆర్ఎస్ పాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల రోజున మధ్యాహ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. ఎంపిడీఓలు పరీక్షా కేంద్రాల్లో డ్యుయల్ బెంచీలు, విద్యుత్, గాలి వెలుతురు, ఫ్యాన్లు, టాయిలెట్లు తదితర సౌకర్యాలను ముందుగానే తనిఖీ చేయాలని సూచించారు. మానసిక ఒత్తిడి లేదా పరీక్షల్లో విఫలమైన విద్యార్థులు ఉచిత కౌన్సిలింగ్ కోసం టెలి మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416 ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్బి రత్నం, ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

### కమీషనర్ మహమూద్ షేక్

కల్వకుర్తి: ఫిబ్రవరి 25: కల్వకుర్తి పట్టణంలో ఆస్తి పన్ను బకాయిలు మార్చి 31 లోపు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ మహమూద్ షేక్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నుల వివరాలు కమిషనర్ వారిని అడిగి తెలుసుకున్నారు. బకాయి ఉన్న ఆస్తి పన్నులు వెంటనే చెల్లించాలని లేనియెడల

పన్నులు బకాయి ఉన్న వారికి రెడ్ నోటీసు ఇవ్వటం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. నోటీసులకు కూడా స్పందించకుండా పన్నులు చెల్లించని వారిపై తెలంగాణ పుర పాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుంది కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా బకాయిలు ఉన్న నల్లా బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని ప్రజలను కోరారు. పట్టణ పరిధిలో ఉన్న వ్యాపారస్థులు తమ వ్యాపారమునకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ లు తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో ఏఈ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ వి ఎల్ పి రాజ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్ల గుర్తింపు - ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

### - 28 ప్రమాద ప్రాంతాలపై తక్షణ చర్యలకు అధికారులకు కలెక్టర్ ఆదేశం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నెలవారీ రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో, జిల్లా ఎస్పీ దరావత్ జానకి సమక్షంలో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను సమగ్రంగా సమీక్షించారు.
జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులపై వివిధ జంక్షన్ల వద్ద మొత్తం 28 బ్లాక్ స్పాట్లు ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాద ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారి మలుపులు, ఫ్లైఓవర్ నిర్మాణాలు వంటి పనులు చేపట్టే ముందు పోలీస్ శాఖకు ముందస్తు సమాచారం ఇవ్వాలని జాతీయ రహదారి ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. తద్వారా ట్రాఫిక్‌ను సక్రమంగా మళ్లించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అపఘాతాలు సంభవించినప్పుడు బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు జాతీయ రహదారులపై తగిన సంఖ్యలో అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.



ప్రమాదాల నివారణలో భాగంగా పోలీస్, ఆర్ ఌ బి, మున్సిపల్ మరియు జాతీయ రహదారి అధికారులతో సమన్వయం చేసుకుని ప్రమాదకర జంక్షన్ల వద్ద సీసీ కెమెరాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఆర్ ఌ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంధ్య, జాతీయ రహదారి రోడ్ సేఫ్టీ ఇన్‌చార్జ్ రఘునందన్ గౌడ్, జాతీయ రహదారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

### పరీక్షలు ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి : అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రంలో హాల్ టికెట్ల పరిశీలన, అభ్యర్థుల హాజరు, సీసీ కెమెరాల పనితీరు, ప్రశ్నాపత్రాల భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించాలన్నారు.పరీక్షా విధుల్లో ఉన్న చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమలు, అనుమతి లేని వ్యక్తుల ప్రవేశం నిలిపివేత వంటి చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంతంగా




పరీక్షలు రాయడానికి అవసరమైన అనుకూల వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పరీక్షా నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, విద్యాశాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని స్థాయిల్లో గట్టి నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు శాఖ, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులపై సమగ్రంగా చర్చించారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా హైస్కూల్, ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థుల కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగంపై అనుమానాస్పద సమాచారం లభించిన వెంటనే పోలీసులకు తెలియజేసి, సంబంధిత విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థుల ప్రవర్తనపై నిఘా ఉంచి అనుమానాస్పద అంశాలను పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. సమీక్షలో పోలీసు అధికారులు ఇటీవల గంజాయి అక్రమ రవాణా కేసులో ఆరుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అనుమానితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాల రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.
యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత కీలకమని, డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్ కుమార్, సిఎంఓ సుధాకర్, ఎఎంఓ డి. శ్రీనివాస్, పోలీసు అధికారులు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

**మల్దకల్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం తెలుగు,హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సిఎస్ నరసింహులు,డిపార్ట్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మొదటి సంవత్సరంలో తెలుగు,హిందీ పరీక్షలకు గాను మొత్తం 159 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 155 మంది హాజరైనట్లు,నలుగురు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని జిల్లా పరీక్షల నియంత్రణ అధికారీ దేవేందర్ రెడ్డి పరిశీలించినట్లు తెలిపారు.అదేవిధంగా పరీక్షా కేంద్రం ఏరియాలో శాంతి భద్రతలను అడిషనల్ ఎస్పీ కూడా పరిశీలించి వెళ్లినట్లు వారు తెలిపారు.

## వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్లో నిధుల పెంచాలి




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 25,( ప్రజా జ్యోతి)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పడి 26నెలలు పూర్తి అయినది పెన్షన్ పెంపుకోసం ఎదురుచూస్తున్నారు. పెన్షన్ పెంపుకోసం 2026-27 బడ్జెట్లో నిధుల కెటాయింపులు పెంచాలి. 2023 డిసెంబర్ నుండి కొత్త పెన్షన్ కోసం నారాయణపేట జిల్లా వికలాంగులు దాదాపుగా 10వేల మంది లబ్దిదారులు ఎదురుచుస్తూన్నా ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయడం లేదు. నారాయణపేట జిల్లాలో సహాయ పరికరాల లబ్ధిరాలు ఎంపిక జరిగి సంవత్సరం అవుతున్నా నేటికి పరికరాలు పంపిణి చెయ్యలేదు. తక్షణమే పరికరాలు పంపిణి చేయడానికి చర్యలు తీసుకోవాలి. అన్నారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పతకం కొనసాగించాలి అన్నారుఇటీవల కేంద్ర ప్రభుత్వం వి.బి.జి. రామ్ జీ 2025 చట్టాని తీసుకువచ్చింది. దీని ద్వారా వికలాంగులపై ఉపాధి పై తీవ్రంగా ప్రభావం పడుతుంది దీనిని వెంటనే రద్దు చేయాలి . ప్రతి గ్రామంలోని వికలాంగులకు జాబ్ కార్డ్స్ జారీ చేసి ఉపాధి హామి పథకంలో పని కల్పించాలని విజ్ఞప్తి చేశారు వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మారుస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ను 34 ను వెంటనే అమలు చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు ఎ బసవరాజ్ ఎండి ఖాతా శ్రీనివాసులు మల్లప్ప పి శ్రీనివాసరెడ్డి హనుమంత్ రెడ్డి పెంటయ్య కే రాములు కె గోవిందు తిప్పయ్య సంజు కుమార్ లక్ష్మణ్ ఉమేరా నారమ్మ రవీంద్రమ్మ లతా తదితరులు పాల్గొన్నారు



# రీల్స్ కంటే చదువుకే ప్రాధాన్యం -- యువత భవిష్యత్తు మీ చేతుల్లోనే

**- వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో విద్యార్థులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనలు**




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
విద్యార్థులు రీల్స్, సామాజిక మాధ్యమాలపై కాకుండా చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్--2026" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యూనివర్సిటీ, స్కూల్, కాలేజీ దశల్లోనే వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది వేయాలని అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడం అలవర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో బేసిక్ స్థాయి ఉద్యోగాల నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగాల వరకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని, ప్రపంచ పరిణామాలపై అవగాహన లేకపోతే కెరీర్‌లో వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పీజీ, డాక్టరేట్ వంటి ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు సమకాలీన పరిజ్ఞానం పెంపొందించుకోవాలని చెప్పారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ప్రతి నెలా పోటీ పరీక్షలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు అకాడమిక్‌గా ప్రతిభ కలిగి ఉన్నా సరైన శిక్షణ లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పోటీ ఉన్న ప్రతి రంగంలో విద్యార్థులు ధైర్యంగా ముందుకు రావాలని, క్విజ్, ఎలక్ట్రీషియన్ కోర్సులు, క్రీడలు వంటి ఏ విభాగమైనా వెనుకడుగు వేయకుండా పాల్గొనాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను వివిధ పోటీ కార్యక్రమాలకు పంపించి అనుభవం పెంచాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ప్రవీణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రశాంత్, ఏసుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం

**- కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ**
**- పేద కుటుంబాల వివాహ భారం తగ్గించడమే లక్ష్యం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఆడబిడ్డల వివాహాలకు అండగా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ గ్రామీణ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల్లో పుట్టిన ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహ సమయంలో కలిగే భారం తగ్గించడమే ఈ పథకాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సాధికారత కోసం వారి పేరుతోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు పథకాలు ప్రవేశపెట్టినట్లు గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, సర్పంచ్ బొట్టు శ్రీను, సుధాకర్, సతీష్, సుదర్శన్, లింగం నాయక్, శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టంకర కృష్ణయ్య, నవనీత, మల్లేష్, సత్యం, సీతారాం నాయక్, వెంకటయ్య, యాది రెడ్డి, లీడర్ రఘు, ఏసుదాస్, కార్పొరేటర్ ప్రశాంత్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కల సాకారం

**- హన్వాడ, కొత్తపేటలో గృహప్రవేశాలు**
**- సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం హన్వాడ, కొత్తపేట గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఈ రెండు గ్రామాల్లో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేశారని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో ఏళ్ల కలలు నెరవేరుతున్నాయని, నేటికీ అనేక గ్రామాల్లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రవేశపెట్టిన ఇండ్ల పథకాల ద్వారా నిర్మితమైన గృహాలు ప్రజలకు ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు కల్పించే వరకు తన కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, సర్పంచ్ ఇస్తత్ సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాములు, మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ హుసేన్, యాది రెడ్డి, బొక్కి రాములు, శేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య, మల్లయ్య, రాజేష్, చెన్నప్ప వెంకటేష్, యేసుదాస్, మహబూబ్‌నగర్ కార్పొరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నిందితులను కఠినంగా శిక్షించాలి

**-మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి**



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 25:**
నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో రజక సామాజిక వర్గానికి చెందిన రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వాళ్లకు కఠినంగా శిక్షించాలని మాదిగల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు సామేలు, ప్రధాన కార్యదర్శి మల్లేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో చిన్నారి మృతికి సంతాపం ప్రకటిస్తూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రవర్ణాల చేతిలో దళిత బహుజనులంతా అంచి వేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,ఇలాంటి దాడులు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడ్డటి ప్రభాకర్,మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్, వ్యవస్థాపక కమిటీ నాయకులు పోలే అశోక్, వార్డు మెంబర్లు ముదిగొండ కవిత రమేష్, జంగిలి సునీత ఆనంద్,మాదిగల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు మంగళగిరి శీను, ప్రచార కార్యదర్శులు, ఈదులపల్లి శ్రీనివాసులు,కట్ట సైదులు,సంయుక్త కార్యదర్శి కొమ్ము నాగయ్య, మీడియా కన్వీనర్ దండు జగన్, జంగిలి రవికుమార్, ఆర్ఎంపీ డాక్టర్ రాజు,గెల్వయ్య,లక్ష్మన్ ప్రసాద్,అంబేద్కర్,శ్రీరాములు, ఐద్రి లింగం, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ వెంకటేష్ గౌడ్ బాధ్యతలు స్వీకారం

**ధన్వాడ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి )**
ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై (ఎస్‌హెచ్ఓ)గా ఎస్సై ఏ వెంకటేష్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఆయన ఇంతకుముందు మహబూబ్‌నగర్ విఆర్ లో విధులు నిర్వహిస్తూ ఉండగా తాజా బదిలీల్లో భాగంగా ధన్వాడకు నియమితులయ్యారు
ఇప్పటి వరకు ధన్వాడ ఎస్సైగా సేవలందించిన ఎస్సై రాజశేఖర్‌ను రాజాపూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు
ఈ సందర్భంగా నూతన ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారిని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు ఎస్పీ గారు నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ మండల పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రజలకు సత్వర సేవలు అందిస్తూ పోలీసులపై విశ్వాసం పెంపొందించే విధంగా పనిచేయాలని ఆదేశించారు
ఈ సందర్భంగా ఎస్సై ఏ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు పోలీస్–ప్రజల మైత్రిని బలోపేతం చేస్తూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు

